# సినిమా న్యూస్

## నెలరోజులకే ఓటీటీలోకి రాబోతున్న 'సింగ్ గీతం'

వైవిధ్యమైన సినిమాలకు కేరాఫ్ అడ్రస్ అయిన లెజెండరీ దర్శకుడు సింగీతం శ్రీనివాసరావు.. 94 ఏళ్ల వయసులోనూ నేటి తరం ప్రేక్షకులను మెప్పించడానికి తీసిన సినిమా 'సింగ్‌గీతం'. 'కల్కి 2898 ఏడీ' ఫేమ్ నాగ్ అశ్విన్ నిర్మాతగా వ్యవహరించిన ఈ మ్యూజికల్ ఫాంటసీ డ్రామాలో అయాన్, అహల్య బమ్రూ, షాలిని కొండేపూడి, తులసి, బెనర్జీ, శివనారాయణ, అగు స్టాన్లీ ముఖ్యమైన పాత్రలు పోషించారు. ఈ క్రేజీ ప్రాజెక్ట్ గత నెల జూన్ 12న థియేటర్లలోకి వచ్చి, బాక్సాఫీస్ దగ్గర మంచి పాజిటివ్ టాక్‌ను సొంతం చేసుకుంది. కొత్త కాన్సెప్ట్‌తో వచ్చిన ఈ సినిమా అటు ప్రేక్షకుల ప్రశంసలతో పాటు సినీ సెలబ్రిటీల మనసులను కూడా గెలుచుకుంది. థియేటర్లలో మంచి విజయాన్ని అందుకున్న ఈ సినిమా, ఇప్పుడు విడుదలైన నెల రోజులకే డిజిటల్ స్క్రీన్‌పై అలరించేందుకు రెడీ అయిపోయింది.

'సింగ్‌గీతం' సినిమా డిజిటల్ స్ట్రీమింగ్ హక్కులను ప్రముఖ ఓటీటీ సంస్థ నెట్‌ఫ్లిక్స్ భారీ ధరకు సొంతం చేసుకుంది. జూలై 9 నుండి ఈ చిత్రం నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ కాబోతున్నట్లు సమాచారం. ఈ సినిమా కేవలం తెలుగులోనే కాకుండా సౌత్ ఇండియాలోని మిగతా ప్రధాన భాషలైన తమిళం, మలయాళం, కన్నడ భాషల్లో కూడా ఒకేసారి అందుబాటులోకి రానుంది. థియేటర్లలో మిస్ అయిన వాళ్లు, అలాగే సింగీతం శ్రీనివాసరావు మ్యాజిక్‌ను మళ్లీ చూడాలనుకునే వాళ్లు జూలై 9 నుండి ఓటీటీలో ఈ మ్యూజికల్ వండర్‌ను ఫ్యామిలీతో కలిసి హ్యాపీగా ఎంజాయ్ చేయొచ్చు. అయితే డిజిటల్ స్ట్రీమింగ్‌కు ముందు బిగ్ సర్‌ప్రైజ్ ఉంటుందని నాగ్ అశ్విన్ గతంలో వెల్లడించిన విషయం తెలిసిందే... థియేటర్ వెర్షన్ కంటె డిఫరెంట్‌గా ఉంటుందని చెప్పడంతో.. సినీ ప్రియుల్లో ఆసక్తి నెలకొంది.




## సంప్రదాయ లుక్‌లో కళ్యాణ్ రామ్

టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ అనిల్ రావిపూడి ప్రస్తుతం విక్టరీ వెంకటేష్, నందమూరి కళ్యాణ్‌రామ్ ప్రధాన పాత్రల్లో ఓ మల్టీస్టారర్ చిత్రాన్ని తెరకెక్కిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో కీర్తి సురేష్, కృతి శెట్టి హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం చఎవఅనివాూఅఱశ్రీ5 మరియు చచీఖ=ూ=2 వర్కింగ్ టైటిల్ తో రూపొందుతోంది. ఇక నేడు నందమూరి కళ్యాణ్‌రామ్ పుట్టినరోజు సందర్భంగా చిత్ర బృందం ఆయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ స్పెషల్ పోస్టర్‌ను విడుదల చేసింది. ఈ పోస్టర్‌లో కళ్యాణ్‌రామ్ లుక్ అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది.

విడుదలైన పోస్టర్‌లో కళ్యాణ్‌రామ్ సంప్రదాయ పంచెకట్టులో, మెడలో పూలదండ ధరించి, స్టైలిష్ సన్‌గ్లాసెస్‌తో ఉత్సాహంగా డ్యాన్స్ చేస్తూ కనిపించారు. పండుగ వాతావరణాన్ని తలపించేలా ఇంటి ఆవరణను పూలతో అందంగా అలంకరించగా, చుట్టూ మహిళలు కోలాటం ఆడుతూ సందడి చేస్తున్న దృశ్యాలు పోస్టర్‌కు మరింత ఆకర్షణను తీసుకొచ్చాయి. ఈ పోస్టర్‌ను బట్టి సినిమాలో అనిల్ రావిపూడి మార్క్ ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో పాటు మంచి హాస్యం, వినోదం కూడా ఉండబోతున్నట్లు స్పష్టమవుతోంది. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్స్ బ్యానర్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతాన్ని అందిస్తుండగా, చిత్రంపై ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.




## రన్ టైమ్‌లో 20 నిమిషాల కోత

రెండు తెలుగు రాష్ట్రాల్లో నాగబంధం సినిమా సక్సెస్ ఫుల్ గా నడుస్తోంది. కలెక్షన్స్ కూడా అద్భుతంగా రాబడుతోంది. అయితే ఈ నేపథ్యంలో నాగబంధం సినిమా రన్ టైమ్ ను 20 నిమిషాల పాటు తగ్గించినట్లు చిత్ర బృందం అధికారికంగా వెల్లడించింది. శుక్రవారం థియేటర్లలో రిలీజ్ అయిన ఈ సినిమా, రన్ టైం మొదట 3.05 గంటలుగా ఉండేది. అయితే దానిని తాజాగా 20 నిమిషాలు తగ్గించారు.

దీంతో 2.45 గంటలు మాత్రమే ఈ సినిమా ఉండనుంది. మూవీ నిడివి ఎక్కువగా ఉందని విమర్శలు వచ్చిన నేపథ్యంలో చిత్రం బృందం.. అనవసరపు సీన్లను తొలగించింది. అయితే 20 నిమిషాల సీన్స్ కట్ చేసినప్పటికీ... విమర్శలు మాత్రం తగ్గడం లేదు. సినిమా రిలీజ్ కంటే ముందు ఇవన్నీ చూసుకోవాలని కౌంటర్లు ఇస్తున్నారు. కాగా ఈ సినిమాకు అభిషేక్ నామ అదర్శకత్వం వహించారు. విరాట్ కర్ణ, నభా నటేష్ హీరో హీరోయిన్లుగా నటించారు. కాగా ఈ సినిమా మొదటి రోజునే రూ.4.67 కోట్ల గ్రాస్ వసూళ్లు రాబట్టింది. వీకెండ్ కావడంతో ఈ సినిమా కలెక్షన్స్ మరింత పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## సంక్రాంతి రేసు నుంచి తప్పుకున్న బాలయ్య

నందమూరి నటసింహం బాలకృష్ణ ప్రస్తుతం 'ఎన్బికే111' వర్కింగ్ టైటిల్‌తో రూపొందుతున్న చిత్రంలో హీరోగా నటిస్తున్న విషయం తెలిసిందే. ఈ సినిమాలో కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటిస్తుండగా, గోపీచంద్ మలినేని దర్శకత్వం వహిస్తున్నారు. వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. మొదట ఈ సినిమాను వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా విడుదల చేయనున్నట్లు ప్రచారం జరిగింది. అయితే తాజా సమాచారం ప్రకారం, ఈ చిత్రం సంక్రాంతి రేసు నుంచి తప్పుకొని ఈ ఏడాది డిసెంబర్‌లోనే ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఇక వచ్చే ఏడాది సంక్రాంతికి విడుదల కానున్న చిత్రాల జాబితాలో మొదట పలువురు స్టార్ హీరోల సినిమాల పేర్లు వినిపించాయి.

అయితే ఒక్కొక్కటిగా ఆ చిత్రాలు సంక్రాంతి బరి నుంచి తప్పుకుంటున్నట్లు వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం క్రేజీ చిత్రాల్లో అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేష్, కళ్యాణ్ రామ్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న చిత్రం మాత్రమే సంక్రాంతి విడుదలకు సిద్ధమవుతోంది. స్టార్ హీరోల సినిమాలు సంక్రాంతి రేసు నుంచి తప్పుకుంటుండటంతో అనిల్ రావిపూడి చిత్రంపై మరింత అంచనాలు పెరుగుతున్నాయని సినీ వర్గాలు భావిస్తున్నాయి. అందుకు ప్రధాన కారణం అనిల్ రావిపూడికి ఇప్పటివరకు పెద్దగా అపజయాలు లేకపోవడం. అలాగే గత రెండేళ్లుగా ఆయన సంక్రాంతి సందర్భంగా విడుదల చేసిన సినిమాలు భారీ విజయాలు సాధించడమే.



